www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం, 1 ఆగస్టు 2024 పేజీలు : 4

# ఖమ్మం నుండి సూర్యాపేట వెళ్లే వాహనదారులకు తీరనున్న కష్టాలు...

**సూర్యాపేట హైవే పై ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్‌కు మంత్రి తుమ్మల ప్రతిపాదనలు..**



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** సూర్యాపేట హైవే పే ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్ మంజూరి కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఫ్లై ఓవర్ లేకపోవటం వల్ల జరిగే అనేక రోడ్డు ప్రమాదాలను వివరిస్తూ మరియు దానిని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, ఫ్లై ఓవర్ మంజూరు చేయుటకు లేఖ రాయగా, మంజూరి చేసిన నేషనల్ హైవే అథారిటీ. మంజూరి అయిన ఫ్లై ఓవర్ పనులను వెంటనే ప్రారంభించాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. సూర్యాపేట నుండి దేవరపల్లి నేషనల్ హైవేలో భాగంగా నిర్మాణం చేసిన రహదారి ఎంతో సౌకర్యంగా ఉన్నప్పటికీ ఖమ్మం నుంచి సూర్యాపేట వచ్చే వాహనాలు విజయవాడ నుండి హైదరాబాద్ హైవే పై ఎంట్రీ వద్ద సూర్యాపేట వైపు వెళ్ళి ముందుకు వెళ్ళాక యూ టర్న్ తీసుకుని మిగతా2 లో..

# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అక్రమ ఇసుక రవాణా జరిమానా పెంపు
- ఇసుక రవాణాపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

2లో..




**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్,డిసిపి ఎం.చేతన లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలోని 18 ఇసుక రీచ్ లను ఎన్.జి.టి మే 31,2024న ఇచ్చిన ఆదేశాల మేరకు మూసి వేయడం జరిగిందని అన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలోని పనులు కొనసాగించేందుకు కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇప్పటివరకు తరలించిన ఇసుక, పనుల నిర్వహణకు అవసరమైన ఇసుక వివరాలతో కూడిన నివేదిక అందిస్తే నీటిపారుదల శాఖ పనులకు ఇసుక కేటాయింపు పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మన జిల్లాలోని ఖమ్మంపల్లి ఇసుక రీచ్ వారం రోజులలో ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## కొత్త పుంతలు తొక్కుతున్న ప్రభుత్వరంగ టెలికాం సంస్థ

# బిఎస్ఎన్ఎల్




- పోస్ట్‌పెయిడ్, ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను 35శాతం వరకు పెంచిన మూడు పెద్ద టెలికాం కంపెనీలు
- ఇతర నెట్వర్క్ ల నుంచి భారీగా బిఎస్.ఎన్.ఎల్ మారుతున్న వినియోగదారులు
- కొత్తగూడెంలో బిఎస్.ఎన్.ఎల్ ఉద్యోగులు, సిబ్బంది ఫలకార్డులతో అవగాహన బైక్ ర్యాలీ
- అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్.. మెరుగైన సేవలు అందిస్తాం ఎంజీఎం: జి.సుభాష్

పోటీ ప్రపంచంలో ప్రయివేటు టెలికాం సంస్థల ముందు నిలబడలేని ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్.ఎన్.ఎల్ ఒకానొక సమయంలో కస్టమర్లు లేక, నెట్వర్క్ సరిగ్గా లేక ప్రైవేట్ కంపెనీల పోటీని తట్టుకోలేక పోయింది. భారతదేశంలోని చాలా మంది సిమ్ వినియోగదారులకు జూలై నెల మంచిది కాదు, ఎందుకంటే ఈ నెలలో, భారతదేశంలోని మూడు పెద్ద టెలికాం కంపెనీలు తమ పోస్ట్‌పెయిడ్ మరియు ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను ఏకంగా 35శాతం వరకు పెంచాయి. దీని కారణంగా, దాదాపు అన్ని రీఛార్జ్ ప్లాన్‌లు చాలా ఖరీదైనవిగా మారాయి. పెరిగిన ధరలతో రిచార్జీల కోసం ప్రజలు చాలా డబ్బు వేచ్చించాల్సి వస్తోంది.ఐతే మూడు పెద్ద టెలికాం కంపెనీలు తమ పోస్ట్‌పెయిడ్ మరియు ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను ఏకంగా 35శాతం వరకు పెంచినా ....భారత ప్రభుత్వ టెలికాం సంస్థ బిఎస్.ఎన్.ఎల్ మాత్రం తన రీఛార్జ్ ప్లాన్‌ల ధరను పెంచలేదు. బిఎస్.ఎన్.ఎల్ యొక్క టారిఫ్ ప్లాన్‌లు జియో, ఎయిర్టెల్ మరియు వోడా ఫోన్, ఐడియా కంటే చాలా చౌకగా ఉంటాయి. ఈ పోటీలో భాగంగానే బీఎస్.ఎన్.ఎల్ భారీ రికార్డు సృష్టించింది. దీని కారణంగా గత ఒక నెలలో భారతదేశంలోని చాలా మంది వినియోగదారులు బిఎస్.ఎన్.ఎల్ సిమ్‌ని కొనుగోలు చేసి ఉపయోగించడం ప్రారంభించారు.

2లో..

• భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్




## నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

2లో

# ఫోక్సో కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

**ముగ్గురికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించిన జిల్లా జడ్జి, ఎన్డిపిఎస్ స్పెషల్ జడ్జ్: పాటిల్ వసంత్**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం లీగల్ న్యూస్: ఫోక్సో కేసులో ముగ్గురు జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎఫ్ఎసి - మొదటి అదనపు జిల్లా జడ్జి, ఎన్డిపిఎస్ స్పెషల్ జడ్జ్ పాటిల్ వసంత్ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాల ప్రకారం 8వ తరగతి చదువుతున్న మైనర్ అమ్మాయి కిరాణా షాప్ లో వెళ్లి వస్తువులు కొనుక్కొని తిరిగి వస్తుండగా... రోడ్డుపై ఒక వ్యక్తి బైక్ పైన కూర్చొని మణుగూరు పక్కన ఉన్న అడవిలోకి తీసుకొని వెళ్లి ముగ్గురు కలిసి మిగతా2 లో..



# కొత్త పుంతలు తొక్కుతున్న ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్

(మొదటి పేజీ తరువాయి)

**రాబోయే రోజుల్లో బి.ఎస్.ఎన్.ఎల్ కు పూర్వవైభవం ఎంజీఎం: జి.సుభాష్..**

భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగం లిమిటెడ్ ( బిఎస్.ఎన్.ఎల్) ను ఆదరించాలని ఏజీఎం జి. సుభాష్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఉద్యోగులు, సిబ్బంది ప్లే కార్డ్స్ చేత పట్టుకొని బైక్ ర్యాలీని నిర్వహించి వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం డి.ఈ కార్యాలయం నుంచి సెంట్రల్ పార్క్ వరకు, తిరిగి విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డు వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏజీఎం సుభాష్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ స%శీ%స్థల్లో ఒక వెలుగు వెలిగి..మొదటిస్థానంలో ఉన్న బిఎస్.ఎన్.ఎల్ తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు. టెలికాం రంగంలోనే రారాజుగా కొనసాగి.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగానికి ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తుందన్నారు. ఇటీవల ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల నెట్వర్క్ సంస్థలు తమ టారీఫ్ ప్లాన్స్ ను అమాంతం పెంచడంతో వినియోగదారుల చూపులు మరోసారి బిఎస్.ఎన్.ఎల్ వైపు చూస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అన్నీ కంపెనీల కష్టమర్ దేవుళ్లను అక్షరించేలా బిఎస్.ఎన్.ఎల్ ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇతర కంపెనీలతో పోల్చుకుంటే బిఎస్.ఎన్.ఎల్ ట్రారీఫ్ ధర పర్వాలేదనేలా ఉన్నాయని వినియోగదారులు




తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో సిగ్నల్స్,ఇంటర్నెట్ స్పీడ్,సర్వీస్ లు అందుబాటులో ఉండడం వినియోగదారులకు కలిసివచ్చే అంశంగా ఉందని ,ప్రజల అభిప్రాయాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. గత నెలరోజుల నుంచి భద్రాద్రి జిల్లాలో ఫ్రీ సిమ్ మేళా నిర్వహిస్తున్నామని దానికి అపూర్వ స్పందన లబిస్తుదన్నారు. వివిధ నెట్వర్క్ నుండి పోర్ట్ అవుట్ చేసుకొని బిఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ లోకి వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేళాలో వినియోగ దారులకు 4జి సిమ్ కార్డును ఉచితంగా అందజేసి వారుకోరుకున్న టారీఫ రీఛార్జ్ కే చెల్లిపులు తీసుకుంటున్నామని తెలిపారు. బిఎస్.ఎన్.ఎల్ సంస్థకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రణాళిక బద్ధంగా, ఉన్నతాధికారుల సూచనలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో ఎస్.డి.ఓపి బానోత్ సక్రు, ఎస్.డి.ఈ మదన్ గోపాల్, షకీల్, గోపి రాజేష్, అజయ్, జె.టి.ఓ లాలు నాయక్, అశోక్, రామరాజు, సందీప్, గణేష్, నరేష్, అంకిత్, రమేష్, నీరజ, సైదులు, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, జె.ఈ లు నూర్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, మాన్ సింగ్, ఆశీర్వాదం, టెక్నీషియన్లు నిరంజన్, రాంకుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సీత, బిఎస్.ఎన్.ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్, మజీద్, విక్టర్, డేనియల్, జాన్సన్, ఫ్రాంచైజీస్ మురళి, బాలు, పాషా, యాదగిరి, బాలాజీ, నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్..**

బిఎస్.ఎన్.ఎల్ ప్రిపేయిడ్ కస్టమర్ల కోసం కేవలం రూ. 108 లకే 28 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 1జి.బి డేటా, 100 ఉచిత ఎస్.ఎమ్.ఎస్ వినియోగించుకోవచ్చునని. అదేవిధంగా రూ. 249 లకే 45 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 2జిబి డేటా, 100 ఎస్.ఎమ్.ఎస్ ఉచితంగా పొందవచ్చు. మరెన్నో ఆఫర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

# సాగర్ జలాలు విడుదల మంత్రి తుమ్మల..

**- ఆయకట్టు అధికారులు, రైతులకు నీటిని వృధాకాకుండా వాడుకోవాలి...**
**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**


**ఖమ్మం/తల్లాడ జూలై 31 (అక్షరంన్యూస్):** నాగార్జున సాగర్ జలాల విడుదల కోసం ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరిన మంత్రి తుమ్మల. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతాంగం కోసం మరియు తాగునీటి కష్టాలు తీర్చడం కోసం ఎడమ కాలువ సాగర్ జలాలను వెంటనే విడుదల చేయాలని ఇరిగేషన్ మంత్రిని కోరగా, తేది 02.08.2024 నాడు సాగర్ జలాలను విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. దీనిమీద మంత్రి తుమ్మల ఆయకట్టు అధికారులు, రైతులకు నీటిని వృధాకాకుండా వాడుకోవాలని సూచించారు.



# ఖమ్మం నుండి సూర్యాపేట వెళ్లే వాహనదారులకు తీరనున్న కష్టాలు...

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ వైపు రావల్సిన పరిస్థితి ఉందని, యూ టర్న్ కష్టాలు లేకుండా ఫ్లై ఓవర్ నిర్మాణం చేస్తే వాహనదారులు సులువుగా ప్రయాణం చేసే సౌకర్యం ఉంటుందనీ మంత్రి తుమ్మల చొరవ తీసుకొని కేంద్రమంత్రి గడ్కరి తో ఫ్లై ఓవర్ నిర్మాణంపై చర్చించి సత్వరమే పనులు చేపట్టాలని కోరారు. ప్రయాణంలో సౌకర్యంతో పాటు ఎలాంటి యాక్సిడెంట్ లు జరగకుండా ఉండటం కోసం ఫ్లై ఓవర్ ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా దీనిని బ్లాక్ఫ్ స్పాట్ గా గుర్తించి ఫ్లైఓవర్ నిర్మించడం వలన అనేక ప్రమాదాలు నివారించగలుగుతామని, ఈ ఫ్లై ఓవర్ నిర్మాణ మంజూరికి సహకరించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.




## నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తూ పట్టుబడిన ట్రాక్టర్ లకు విధించే జరిమానాలను 5 వేల రూపాయల నుంచి 25 వేల రూపాయలకు, లారీలకు విధించే జరిమానాన్ని 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకు పెంచుతూ జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ చట్టం అమలుకు సంబంధించి కలెక్టర్ అధికారులతో చర్చించారు. వృద్ధాప్యంలో తమ సంరక్షణ చూడటం లేదంటూ వృద్దులు అందజేస్తున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, తహసిల్దారులు, పోలీస్ అధికారులు సంయుక్తంగా కేసులను పరిశీలించి చట్ట ప్రకారం వృద్ధాప్యంలోని తల్లిదండ్రులకు మెయింటేనెన్స్ ఇప్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మైనింగ్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఎసిపి లు, మైనింగ్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై -31 అక్షరం న్యూస్:** నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ ధరణి దరఖాస్తుల పై జిల్లాలోని తహసిల్దార్ లతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న సమస్యలు వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని, అదే సమయంలో ఎక్కడ పొరపాటు కాకుండా జాగ్రత్త వహించాలని, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులకు అనుగుణంగా బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం దరఖాస్తులు పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్ తక్కువగా ఉన్న మండలాలు వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ధరణి దరఖాస్తుల గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన వివిధ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములకు ధరణిలో పూర్తిస్థాయి సంరక్షణ కలిగించేలా ప్రొహిబిటెడ్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు డిప్యూటీ తాసిల్దారులుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

(మొదటి పేజీ తరువాయి)

మానభంగం చేసినారని, మణుగూరు అశోక్ నగర్ కాలికి కాలనీకి చెందిన దేగల యశ్వంత్, నిట్ట ప్రశాంత్ , సిద్ధి నరేష్ అను వారి పేర్లను తెలుసుకొని మణుగూరు పోలీసు వారికి 2019- 03-25 న ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. రమేష్ బాబు కేసు నమోదు చేసి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.భాను ప్రకాష్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు డాక్టర్ శబరీష్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన అనంతరము, కేసు పూర్వాపరాలు పరిశీలించి ముగ్గురు నేరం చేశారని కోర్టు భావించి ముగ్గురికి జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి 2000/- రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ, మైనర్ అమ్మాయికి ఐదు లక్షల రూపాయలు ను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఫిక్స్డ్ డిపాజిట్ చేయాలని జడ్జి తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ వాదించగా. కోర్టు డ్యూటీ ఆఫీసర్ మణుగూరు పిసి ఎం.అశోక్, కోర్టులైజాన్ ఆఫీసర్ ఎస్.కే. ఘని లు సహకరించారు.



## అనుమతులు లేని ఆసుపత్రి సీజ్

**- అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు డిఎం.హెచ్.ఓ :డా.ఎల్.భాస్కర్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జులై.31/ అక్షరం న్యూస్:** ప్రయివేటు మరియు రక్త పరీక్ష కేంద్రాలు తప్ప కుండా వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు పొందాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ నాయక్ పేర్కొన్నారు .ఈసందర్భంగా జిల్లా వైద్యాధి కారి డాక్టర్. ఎల్. భాస్కర్ కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రయివేటు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం పట్టణ శ్రీ అమృత దీప ఆర్థోపెడిక్ ప్రయివేటు ఆసుపత్రి నిర్వాహకులు ఎటువంటి అనుమతులు లేకుండా ఆస్పత్రిని నిర్వహించడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీజ్ చేయడం జరిగినది. ఈసందర్భంగా డిఎం.హెచ్.ఓ డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయుష్, అలోపతి, నేచరోపతి, యునాని, ఫిజియోథెరపీ, అన్ని రకాల ప్రయివేటు ఆసుపత్రులు తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అనుమతులు పొందాలని, లేని యెడల చట్టపరంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట పిఓ.ఎన్.ఎసిడి డాక్టర్ మధురం, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిద్దిన్ ఉన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**- బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు ఆంజగౌడ్**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -31(అక్షరం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రుణ మాఫీ సాంకేతిక లోపాలతో కూడుకున్న రైతుల జాబితా ను ఇప్పటికి అధికారులు సరిచేయడం లేదని ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు ఆంజగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక మండల బీజేపీ కార్యాలయం లో భాజపా శ్రేణులతో కలిసి పత్రిక సమావేశం ఏర్పటు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆధార్ లింక్, బ్యాంకు అకౌంట్,ఆన్ లైన్ లో భూమి చుపియకపోవడం లాంటి సాంకేతిక లోపాల వల్ల అర్హులైన రైతులకు రైతు రుణ మాఫీ అమలు కావడం లేదని,అన్నారు. వెంటనే క్షేత్ర స్థాయిలో ఇలాంటి సమస్యలు ఉన్నవారిని వ్యవసాయ అధికారులు ద్వారా సమాచారం సేకరించి రుణ మాఫీ జరిగేలా చూడాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలనీ లేని యెడల ముస్తాబాద్ బీజేపీ మండల శాఖ తరుపున ధర్నా రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లోఅంజగౌడ్. గిరిధర్ రెడ్డి.క్రాంతి కళ్యాణ్ . బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## గొర్రె కాపరుల సంక్షేమ హక్కుల సాధన కోసం పనిచేయాలి



**పెద్దపల్లి టౌన్ జూలై 31 అక్షరం న్యూస్:** గొర్రె కాపరుల సంక్షేమం వారి హక్కుల సాధన కోసం పనిచేయాలని గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ఆ సంఘం నాయకులకు పిలుపునిచ్చారు సంఘం పెద్దపల్లి జిల్లా వర్కింగ్ అధ్యక్షులుగా నియామకమైన సలేంద్ర రాములు యాదవ్ ను పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఘనంగా సత్కరించారు పూలమాలలు శాలువా లతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని రాములు యాదవ్ తెలిపారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ పెద్దపల్లి సుల్తానాబాద్ మండలాల అద్యక్షులు దాడి చంద్రమొగిలి ఆముల భూమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మన్ నాయకులు నర్ల అంజయ్య పర్ష సమ్మయ్య పెగడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూల్స్‌ను అభివృద్ధి చేయాలి

**- అసెంబ్లీలో ప్రసంగించిన గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**జ్యోతి నగర్ జులై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూలు అభివృద్ధి చేయాలి అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ సర్కారు ఎంకరేజ్ చేసినందుకే గుత్తా జ్వాల సానియా మీర్జా వంటి క్రీడాకారులు తయారయ్యారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. లిప్రభుత్వం పాఠశాలల్లో విద్యతో పాటు స్పోర్ట్స్ని పూర్తిస్థాయిలో పిల్లలకు అందించాలి అని చెప్పారు. ప్రస్తుతం ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్ వరకే చదివిస్తున్నారని స్కూల్ నుంచి బయటకు వెళ్లగా వారిని పట్టించుకోవడం లేదన్నారు క్రీడాకారులను మెడల్స్ సాధించడానికి అవసరం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ప్రోత్సాహం వల్లనే జ్వాల సోనియా మీర్జా క్రీడాకారులు తయారయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రవేటు స్కూల్లో స్పోర్ట్స్ పీరియడ్ కచ్చితంగా జరిగేలా చూడాలన్నారు గ్రౌండ్ లేని స్కూల్ పై పీటీలు లేని స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు రామగుండం నియోజకవర్గంలో క్రీడా ప్రాంగణని ఏర్పాటు చేయాలని సర్కార్ ను కోరారు కరీంనగర్ లో ఉన్న స్టేడియం ని అంతర్జాతీయ స్థాయి డెవలప్ చేయాలని కోరారు.

# ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండర్ ప్రక్రియ జరపకుండానే సంత టెండర్లు

**- నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు పిర్యాదు జేసిన అఖిలపక్ష నాయకులు**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.31/ అక్షరం న్యూస్:** ప్రభుత్వ కాంట్రాక్టు పనుల కేటాయింపులో రూ.5,00,000 దాటిన పనులకు ఇ- ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండర్ నిర్వహించాలనే నిభందన వున్నప్పటికీ వారంతపు సంత టెండర్ ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని అఖిలపక్ష నాయకులు బుధవారం కలెక్టర్ జితేష్.వి.పాటిల్ కు బుదవారం పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బాలశౌరి,బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్,సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ మాట్లాడుతూ రూ.5,00,000 దాటిన ప్రభుత్వ కాంట్రాక్టు పనులు ఇ- ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండర్లు పిలవాలని నిభందన ఉన్నప్పటికీ వారాంతపు సంత టెండర్ అప్ సెట్ ప్రైజ్ 34,46,099 ఉండగా ఏ విధమైన టెండర్ నోటిఫికేషన్ పత్రికా ప్రకటన ఇవ్వకుండా నిర్వహించారని, అదేవిధంగా దినసరి మార్కెట్ టెండర్ నిర్వహించడం జరిగిందని, మాంసం వ్యర్థాల తరలింపు ప్రక్రియ కూడా టెండర్ నిర్వహించకుండా గతంలో టెండర్ ఉన్నవారికే సంవత్సరం కాలం పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో కేవలం 2,00,079కు కొనసాగించడం మూలంగా కొత్తగూడెం మున్సిపాలిటీకి గతంలో ఎన్నడూ లేని విధంగా నష్టం వాటిల్లుతుందని దీనిపై విచారణ జరిపించి టెండర్లు రద్దు చేయాలని, మున్సిపాల్టీ వారు నిర్దేశించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై మరియు వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సిండికేట్ రాజకీయాలు నడుపుతూ కొత్తగూడెం మున్సిపాలిటీకి సుమారు ఎనబై లక్షల రూపాయలకు గండి పడేలా చేసిన రాజకీయ నాయకుల వ్యవహారం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సాధిక్ పాషా, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సంస్థ ద్వారా పలు పేద కుటుంబాలకు సాయం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 31 అక్షరం న్యూస్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్ కు చెందిన కామెర లక్ష్మయ్యకు చెందిన ఇళ్ళు ఇటీవల కాలిపోయినప్పుడు అతను దాచుకున్న దాదాపు రూ, 13000/- రూపాయలు కూడా కాలిబూడిద కాగా, కాలిపోయిన నోట్లను సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తన స్వంత ఖర్చులతో హైదరాబాద్ లోని ఆర్. బి. ఐ బ్యాంకుకు వెళ్లి నోట్లు మార్చి కమాన్ పూర్ మండల తహసీల్దార్ ఆరిపోద్దీన్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు అదనంగా రూ,7000/- కలిపి మొత్తం రూ,.20,000/- సుందరం ఫౌండేషన్ తరుపున బోనాల వెంకటస్వామి అందజేశారు. అలాగే సిద్దిపల్లె గ్రామపంచాయతి పరిధిలోని శాలపల్లెకు చెందిన సజ్జనపు రాజనందం ఇటీవల మరణించిగా సదరు బాధిత కుటుంబానికి 25కిలోల బియ్యం, కమాన్ పూర్ కు చెందిన మార్త సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా సదరు బాధితున్ని పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు రూ, 2 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, టెక్కం కుమార్, రాధారపు వెంకటేష్, ఎదురుగట్టు సతీష్, బోయిని సంతు కామెర శంకర్, రాధారపు సది సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 31 అక్షరం న్యూస్** : రామగిరి మండలం సెంటినరీ కాలనీ జూన్ 1 లో శ్రీ దుర్గా గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో బోనాల కార్యక్రమంఘనంగా నిర్వహించడం జరిగింది. ఆషాఢమాసం చివరి రోజులు కావడంతో గ్రామ దేవతలకు కాలనీలోని మహిళలు ఒక్క బోనం చొప్పున తీసుకవచ్చి గ్రామస్తులందరూ ఒక్క చోట కలిసి బోనాలను ఊరేగింపుగా గ్రామ దేవతల వద్దకు తీసుకవచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండాలని.. పశు, పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని , కాలనీలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కావేటి పాండు, అల్లిపు కుమారస్వా మి, గంటకోట వెంకటేష్, ప్రేమ్ కుమార్, కందే అజయ్, సందీప్, సుద్దాల శ్రీకాంత్, రాకేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పదవీ విరమణ చేసిన అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం

**-పదవీ విరమణ చేసిన చొప్పదండి సెక్టార్ అంగన్వాడీ సిబ్బంది**
**-పాల్గొన్న అంగన్వాడీ అధికారులు, అంగన్వాడీ టీచర్ లు**




**చొప్పదండి /కరీంనగర్, జులై 31(అక్షరం న్యూస్ ):** చొప్పదండి సెక్టార్ అంగన్వాడి సిబ్బంది పదవీ విరమణ కార్యక్రమం ని ఘనంగా నిర్వహించి, పదవీ విరమణ చేసిన వారిని ఘనంగా సన్మానించారు. వారితో కలిసి పనిచేసిన తోటి అంగన్వాడి టీచర్లు, సిబ్బంది పదవీ విరమణ చేసిన వారి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు, వారితో ఉన్న అనుబంధాలను పంచుకున్నారు. తోటి అంగన్వాడి టీచర్లు పదవీ విరమణ చేసిన వారిని సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ టి రమ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# పార్కులో మొక్కలు నాటిన పదవీ విరమణ పొందిన ఎన్టిపిసి ఉద్యోగులు








**జ్యోతి నగర్ జులై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** : ఎన్టిపిసి రామగుండంలో ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ పొందిన 9 మంది ఉద్యోగులను బుధవారం ఎన్టిపిసి యాజమాన్యం ఘనంగా సత్కరించింది. పదవి విరమణ పొందిన జనరల్ మేనేజర్ గౌతమ్ కుమార్ హల్దార్ ఏజీఎం సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి మేనేజర్ బి నాగేశ్వరరావు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం జె నాయుడు గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల స్వామి పి ఆర్ సెక్షన్ అధికారి విష్ణువర్ధన్ రావు అబ్దుల్ కరీం కోటి డేవిడ్ జే ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులతో సహా ఏ కో పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఇతర జనరల్ మేనేజర్లు ఏజీఎం విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ రిటైర్ అయిన వారంతా సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కుటుంబం అండగా ఉండాలని సూచించారు. ఎన్ టి పి సి కి వారి సేవలు కృషి ఎంతో ఉపయోగ పడ్డాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం కార్యదర్శి శ్రీనివాస్ గుర్తింపు యూనియన్ కార్యదర్శి రాజేశ్వర్, విజయేందర్ రెడ్డి శ్రీనివాస్ సత్యనారాయణ కోలిపాక సుజాత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం చేసిన మెగా అభిమాని



**పెద్దపల్లి టౌన్ జులై 31 అక్షరం న్యూస్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం గట్టు బూత్కూర్ గ్రామానికి చెందిన పుష్పలత రక్త రక్తహీనతతో అనారోగ్యానికి గురికాగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రాజ రాజేశ్వరి అసుపత్రిలో చికిత్స పొందుతుంది రోగి బంధువులు పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన జిల్లా పవన్ కళ్యాణ్ యువత నాయకుడు మేరుగు నరేష్ ను వాట్సాప్ ద్వారా సంప్రదించగా వెంటనే స్పందించి బుధవారం కరీంనగర్ రక్త నిధి కేంద్రానికి వెళ్లి బి-పాజిటివ్ రక్తం 13వ సారి దానం చేసిన నరేష్ సేవా ఉదారతను చాటుకున్నాడు.ఈ సందర్భంగా మేరుగు నరేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి పలుమార్లు రక్తదానం చేశానని మునుముందు కూడా రక్త దానం చేస్తానని తెలిపారు యువకులు అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆపదలో ఉన్న వారిని రక్తమిచ్చి ప్రాణాలను కాపాడాలని నరేష్ యువతకు విజ్ఞప్తి చేశారు ఆపదలో రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చి రక్తదాన చేసిన మేరుగు నరేష్ ను చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వెన్నం రవీందర్ జిల్లా రక్తనేత్ర దాన కన్వీనర్ సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ లు అభినందించారు.

## పంచాయతీల స్పెషలాఫీసర్లు జరంతా గ్రామాలపై దృష్టి పెట్టండి

**-నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ ఓడేటి చంద్రశేఖర్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జులై 31 అక్షరం న్యూస్:** గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారాలను నియమించగా వారు సరిగా గ్రామాలను పట్టించుకోవడం లేదుఅని జాతీయ మానవ హక్కుల కమిటీ మెంబర్ ఓడేటి చంద్రశేఖర్ ఆరోపించారు. బుధవారం రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో గత 15 రోజుల నుండి వర్షాలుపడడం తోగ్రామాలలో పేరుకు పోయిన చెత్త ,ఇతర వ్యర్థాల వల్ల విజృంభిస్తున్న దోమలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్,డయేరియా, వ్యాధుల నుండి ప్రజల్ని రక్షించండి.అనేక గ్రామాలలో బ్లీచింగ్ క్లోరినేషన్ జరగడం లేదు.దోమలను తరిమేసే పొగ గొట్టాల మిషన్ లు ఉన్న పంచాయతీ రూములలో మూలకే పడేశారు. వెంటనే పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చి ప్రజల్ని కాపాడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీరామగిరి మండల అధ్యక్షుడు సందెల శ్రీనివాస్, కమాన్పూర్ మండల్ అధ్యక్షుడు శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## కమాన్ పూర్ ఇంచార్జి ఎంపీడీవో గా సురేష్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 31 అక్షరం న్యూస్:** కమాన్ పూర్ ఇంచార్జి ఎంపీడీవోగా మండల పర్యవేక్షణ అధికారి సురేష్ ను నియమిస్తూ ఉత్తర్వుల కాపీని జడ్పి సీ.ఈ.వో నరేందర్ అందజేస్తూ బాధ్యతలు అప్పగించారు. అనంతరం జడ్పి సీ. ఈ. వో . నరేందర్ మాట్లాడుతూ.. మండలంలోని సమస్యల పరిష్కారించే విధంగా చర్యలు చేపడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలని సూచించారు. ఉద్యోగులు అందరు అంకిత భావంతో విధి నిర్వాహణ బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజు గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య నిర్వాహణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన పర్యవేక్షణ అధికారి సురేష్ కు తోటి ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.